కమ్మని 'గోరుముద్ద'

'గోరుముద్ద'..తిన్నంత!

- ఇంటివంటలా విద్యార్థులకు రుచికరమైన ఆహారం
- పక్కాగా అమలవుతున్న 'జగనన్న గోరుముద్ద'
- పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల హాజరుశాతం


రాయదుర్గం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు


రాధాకృష్ణ మున్సిపల్ స్కూల్‌లో భోజనం వడ్డిస్తున్న హెచ్‌ఎం (ఫైల్)

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంటే ఉడికీ ఉడకని పురుగుల అన్నం, నీళ్ల సాంబారు అని విద్యార్థులు కడుపు మాడ్చుకునేవారు..ఇదేమని వండే వారిని అడగలేక, పస్తులుండాల్సిన పరిస్థితి. ఇదంతా టీడీపీ హయాంలో నిత్యకృత్యంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. 'నాడు–నేడు' అన్నరీతిలో పాఠశాలల రూపురేఖలు మార్చారు. డ్రాపౌట్స్‌ను తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. 'జగనన్న గోరుముద్ద' పేరుతో రోజుకో మెనూతో రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్తూ చక్కగా చదువుకుంటున్నారు. – రాయదుర్గంటౌన్:

నియోజకవర్గం	ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య (1 నుంచి 10వ తరగతి వరకు)
రాయదుర్గం	301	49,121
కళ్యాణదుర్గం	300	33,339
ఉరవకొండ	225	30,798
మొత్తం	826	1,13,258

ప్రభుత్వ పాఠశాల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం పక్కాగా అమలు చేస్తున్నారు. పథకం బాధ్యతలు పాఠశాలల హెచ్‌ఎంలకు అప్పగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ కమిటీ ప్రతినిధులు కూడా నాణ్యతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంఈఓలు తరచూ గోరుముద్ద పథకంపై పర్యవేక్షించి, నాణ్యత ప్రమాణాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది.

విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట..

ప్రభుత్వ పాఠశాలల్లో బలమైన, రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా విద్యార్థుల ఎదుగులకు తోడ్పడడమే కాక చాలా వరకు పిల్లల డ్రాప్ అవుట్ సమస్య తీరుతుందనే గొప్ప సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు చేపట్టారు. మధ్యాహ్న భోజనంలో వారంలో ఐదు రోజులు కోడిగుడ్డు అందిస్తున్నారు. వారానికి మూడు రోజులు రాగిజావ ఇస్తున్నారు. దీంతో పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని ఉపాధ్యాయులు చెప్తున్నారు.

గోరుముద్దలో మెనూ ఇలా..

సోమవారం : వేడి వేడి పొంగల్, ఉడికించిన గుడ్డు, వెజిటబుల్ పలావ్, కోడిగుడ్డు కూర, చిక్కీ
మంగళవారం: చింతపండు/నిమ్మకాయ పులిహోరా, టమాట/దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, రాగిజావ
బుధవారం: వెజిటబుల్ బిరియాని, ఆలూ కూర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
గురువారం : నిమ్మకాయ పులిహోరా, టమాట పచ్చడి, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శుక్రవారం : అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శనివారం: ఆకుకూర అన్నం, పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగిజావ

నాణ్యమైన భోజనం



మన ఇంట్లో కూడా లభించని విధంగా రోజూ రుచికరమైన అందిస్తున్నారు. నాతోటి విద్యార్థులందరూ పాఠశాల ల్లోనే భోజనం చేస్తున్నారు. గతంలో ఇంటి నుంచి భోజనం తెచ్చుకునే వాళ్లం. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. మెనూ ప్రకారం రోజు ఒకరకం వంటతోపాటు గుడ్డు, చిక్కీ, మూడురోజుల పాటు రాగిజావ అందిస్తున్నారు. – 8వ తరగతి, జడ్పీ బాలికోన్నత పాఠశాల, రాయదుర్గం

మెనూ మారింది



మారిన మెనూతో భోజనం చాలా బాగా ఉంటుంది.రోజూ పర్యవేక్షిస్తూ భోజనం నాణ్యతలో లోపం లేకుండా చూసుకుంటున్నాం. గతంతో పోల్చితే మెనూ మారడంతో పిల్లలందరూ భోజనం చేస్తున్నారు. పోషక విలువలతో కూడిన భోజనం పిల్లలకు దక్కుతుంది. తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు డ్రాప్ అవుట్ లేకుండా దోహదపడుతుంది.
– జయప్రద, హెచ్‌ఎం, జెడ్పీ బాలికోన్నత పాఠశాల

క్లుప్తంగా

అంజన్నకు అభిషేకం


అలంకరణలో అంజన్న

బొమ్మనహాళ్: నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

పాఠశాల వార్షికోత్సవం

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు హేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవంలో సర్పంచ్ వెంకటేశులు, ఎంఈఓ నాగమణి, రిటైర్డ్ హెచ్‌ఎం సత్యనారాయణ, రిటైర్డ్ టీచర్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు. దేశభక్తి గేయాలు, జానపద గేయాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ఆహ్వానితులుగా అనంతపురం నుంచి రిటైర్డ్ టీచర్ ఆదిలక్ష్మి హాజరై, పాఠశాలకు రూ.20 వేలు వితరణ చేశారు. ఉపాధ్యాయులు ప్రహ్లాద, వెంకటప్ప, మహేంద్ర, కీర్తి తో పాటు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యత లోపించకూడదు


మాట్లాడుతున్న పీఆర్ ఎస్ఈ వీరా స్వామి

కూడేరు: భవన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ వీరా స్వామి ఆదేశించారు. శనివారం ఆయన కూడేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు–నేడు పథకం కింద సుమారు రూ.90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఎనిమిది అదనపు తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించారు. నిర్ణయించిన గడువు లోపు నిర్మాణపు పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని హెచ్‌ఎం శ్రీదేవికి సూచించారు. అనంతరం కూడేరు, ముద్దలాపురం, జల్లిపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేయబోవు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.

వైఎస్సార్ సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ప్రణయ్ రెడ్డి

కూడేరు: ఎంఎంహళ్లి ఎస్టీ కాలనీకి చెందిన 10 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. శనివారం ఉరవకొండలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాయలసీమ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. ప్రణయ్‌రెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. జగనన్న ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఆకర్షితులమై పార్టీలోకి చేరినట్లు సునీల్, వీరన్న, కుంటి గంగన్న, వెంకటేష్, పెద్ద గంగన్న, మహేష్, శ్రీనివాసులు, దుర్గప్ప, రామన్న, హనుమన్న తెలిపారు. కార్యక్రమంలో కూడేరు సింగిల్ విండ్ అధ్యక్షుడు వడ్డే గంగాధర్, పార్టీ నేతలు గోవింద్, లక్ష్మన్న, నాగరాజులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై శిక్షణ


ఈవీఎంల వినియోగంపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఉరవకొండ: పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించనున్న ఈవీఎంలు, వీవీప్యాట్‌ల వినియోగంపై నోడల్ అధికారులు, సెక్టోరియల్ ఆఫీసర్లకు శనివారం శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంలు మొరాయించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కగిగి ఉండేలా శిక్షణ ఉంటుందన్నారు. ఈవీఎంల పనితీరుపైన నోడల్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు తెలుసుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించామన్నారు.

ఇద్దరికి గాయాలు

బ్రహ్మసముద్రం : నాగిరెడ్డిపల్లి ఫారెస్ట్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు దేవపుత్ర, తిప్పేస్వామి గాయపడ్డారు. వీరు కళ్యాణదుర్గం నుంచి బ్రహ్మసముద్రానికి వెళ్తుండగా, నాగిరెడ్డిపల్లి సమీపంలో ప్రమాదం జరిగింది. అటుగా వెళ్తున్న ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు వారిని గుర్తించి, గాయపడిన ఇద్దరినీ కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తిప్పేస్వామికి కాలికి తీవ్ర గాయమైంది. దేవపుత్రకు స్వల్ప గాయాలయ్యాయి.

బాల్య వివాహాలతో భవిష్యత్ అంధకారం

శెట్టూరు: బాల్య వివాహాలతో భవిష్యత్ అంధకారమవుతుందని జిల్లా బాలల పరిరక్షణ అధికారులు చంద్రకళ, మంజునాథ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ' బాల్య వివాహాలపై అవగాహన' కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బల్య వివాహాలు చట్టరీత్యానేరమని, బాల్య వివాహాలు చేసుకోవడం, చేయడం ద్వారా జరిగే అనర్థాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఓ లలిత, మహిళ పోలీస్ బేబి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుకాణాల తనిఖీ

బొమ్మనహాళ్: మండలంలోని దుకాణాలను తూనికలు కొలతల అధికారులు శనివారం తనిఖీ చేశారు. మండలంలోని కురువల్లి, ఉంతకల్లు క్రాస్‌లో ఉన్న ఎరువుల దుకాణాలు, ఎలక్ట్రానిక్ దుకాణాలు తనిఖీ చేశారు. వే మిషన్లుకు సీల్ లేకపోవడంతో ఇన్‌స్పెక్టర్ శంకర్ జరిమానా వేశారు. ఇక్కడ వ్యాపారులు వే మిషన్లను కర్ణాటకలోని బళ్లారి నుంచి తీసుకొచ్చి సీల్ లేకుండా ఉపయోగిస్తారని తెలిపారు. అలాంటి వాటిని గుర్తించి జరిమానాలు వేస్తున్నామని తెలిపారు.

వరిగడ్డి వామి దగ్ధం

కణేకల్లు: మండలంలోని మాల్యంలో శనివారం ప్రమాదవశాత్తూ కురుబ రామచంద్రప్ప అనే రైతుకు చెందిన వరిగడ్డి వామి దగ్ధమైంది. ఉరవకొండ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. రూ.లక్ష నష్టపోయినట్లు బాధితుడు తెలిపాడు.

నేటి నుంచి వన్నూరుస్వామి ఉరుసు

కణేకల్లు: మండలంలోని జక్కలవడికిలో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలసికట్టుగా జరుపుకునే వన్నూరుస్వామి ఉరుసు ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. 18న ఉదయం గంధం, అదే రోజు రాత్రి నుంచి ఉరుసు ప్రారంభం కానున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం వేకువజామున 3 గంటలకు షంషీర్‌ను గుర్రపుస్వారీ ద్వారా గ్రామ పురవీధుల్లో ఊరేగించనున్నారు. ఊరేగింపు అనంతరం సోమవారం ఉదయం 6 గంటలకు షంషీర్ దర్గాకు చేరుకోనుంది.

'సిద్ధం' సభకు పెద్దఎత్తున తరలిరండి


మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి


సిద్ధంసభకు రావాలని ఉరవకొండలో ఆహ్వానిస్తున్న పార్టీ నాయకులు

ఉరవకొండ: రాప్తాడు ఆటో నగర్ వద్ద జరగనున్న సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ నరసింహులు, నాయకులతో కలిసి విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. గత నెలలో ఉరవకొండలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న ఆసరాసభ పెద్ద ఎత్తున జయప్రదం అయ్యాయన్నారు. ఇదే తరహాలో రాప్తాడు వద్ద జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా 200 బస్సులు ఏర్పాటు చేశామని, ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా సీఎం సభకు తరలిరావాలని కోరారు.

సభకు అన్నివర్గాలూ 'సిద్ధం'

ఉరవకొండ: రాప్తాడు ఆటోనగర్‌వద్ద ఆదివారం నిర్వహించనున్న సిద్ధం సభ కోసం నియోజకవర్గం నుంచి అన్ని వర్గాల వారూ పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఉరవకొండలో గత నెలలో కనీవినీ ఎరగని రీతీలో నిర్వహించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా సభ దిగ్విజయమైంది. దీంతో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డిని స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సిద్ధం సభకు ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా తరలివెళ్లేందుకు 300 బస్సులు ఏర్పాటు చేశారు. చేనేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు సీఎం సభకు రావాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు.

సిద్ధం సభ వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాంది

రాయదుర్గం: రాష్ట్ర చరిత్రలోనే రాప్తాడు సమీపంలో జనసునామీతో ఆదివారం సిద్ధం సభ దద్దరిల్లిపోనుందని, రాయదుర్గం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం అన్ని వర్గాల ప్రజల్లోనూ ఉత్సాహం నింపి, వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాందీ అవుతుందన్నారు. సిద్ధం సభకు రాయదుర్గం నుంచి పార్టీ శ్రేణులు, జగన్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ శకం ముగిసినట్టేనన్నారు. టీడీపీ 41 ఏళ్ల చరిత్రలో రాజ్యసభలో అడుగుపెట్టకపోవడం ఇదే తొలిసారి అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు తథ్యమని జోష్యం చెప్పారు. ప్రజలను ఎంత మభ్యపెట్టినా వారి హృదయాల్లో జగన్ మాత్రమే ఉండిపోతాడన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం


కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య


ఆర్డీఓ రాణిసుస్మితతో చర్చిస్తున్న ఎంపీ రంగయ్య

- ఎంపీ తలారి రంగయ్య పిలుపు

కళ్యాణదుర్గం: రాప్తాడులో ఆదివారం జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేద్దామని ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డీలర్లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సిద్ధంపై సమావేశం నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి 300 బస్సులకు పైగా ఏర్పాటు చేసినట్లు ఎంపీ తెలిపారు. సభ అనంతరం స్వగ్రామాలకు వచ్చే వరకు బస్ ఇన్‌చార్జ్ బాధ్యత వహించాలని చెప్పారు. నియోజకవర్గం నుంచివేలాదిగా ప్రజలను తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సభకు వచ్చే ప్రతి కార్యకర్తా క్రమశిక్షణతో మెలగాలన్నారు. పోలీసులు, అధికారులతో వాగ్వాదాలు, ఓవర్ స్పీడ్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అంతకుముందు కళ్యాణదుర్గం పట్టణంలోని కూరగాయల వ్యాపారులు, మెకానిక్ అసోసియేషన్, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, హౌసింగ్ అధికారులతో ప్రస్తుత ప్రగతి, చేపట్టిన పనులపై ఎంపీ సమీక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, జేసీఎస్ కన్వీనర్ అర్చన, సీనియర్ నాయకులు సుధీర్, గంగాధర్, నాయకులు కిరీటి యాదవ్, హరి, లింగమూర్తి,బొమ్మలింగప్ప, పాలాక్షి, వన్నూరుస్వామి, జోసెఫ్ కిశోర్, తమ్మన్న, రామాంజినేయులు, ఇబ్రహీం, పాల్గొన్నారు.

బీటీపీ పనులను వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం: భైరవానితిప్ప (బీటీపీ) ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఎంపీ తలారి రంగయ్య సూచించారు. శనివారం స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీఓ, ఐదు మండలాల తహసీల్దార్లతో బీటీపీ, ప్రజా పంపిణీ వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బీటీపీ వరకు జరుగుతున్న కాలువ నిర్మాణ పనులు వివరాలు, భూసేకరణ, ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులపై అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు ఎదురుచూస్తున్న బీటీపీ కాలువ పనులు పూర్తి చేస్తే రాబోవు రోజుల్లో శాశ్వత సాగు, తాగునీటి సమస్య తీర్చొచ్చని అధికారులతో అన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తింపజేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ రమావత్‌దేవి తదితరులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భవాని

గుమ్మఘట్ట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతి నిధులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ భవాని తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు ప్రగతి నివేదికలను చదివి సభ్యులకు వినిపించారు. పలు సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు గళం విప్పారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పట్టించుకోలేదని ఇన్‌చార్జ్ ఏఈ బాలచంద్రను వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి నిలదీశారు. ఎంపీడీఓ గౌరీదేవి, వైస్ ఎంపీపీలు రామకృష్ణారెడ్డి, జయమ్మ, ఏఓ నిర్మల్ కుమార్, హౌసింగ్ ఏఈ వసంత ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు, పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

వజ్రకరూరు: స్థానిక స్త్రీశక్తి భవనంలో ప్రజా సమస్యలపై శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు గళమెత్తారు. ఎంపీపీ రమావత్‌దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలు పాపన్న, నాగలక్ష్మి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, ఎస్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్,వైస్ ఎంపీపీ సుశీలారాణి, ఎంపీటీసీ ఫిరోజ్‌బాను, కొనకొండ్ల ఎంపీటీసీ మునయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ముద్దయ్య పలు సమస్యలు సభ దృష్టికి తెచ్చారు. వెంకటాంపల్లి, పందికుంట సర్పంచు భూమా కమలమ్మ, ఉమామహేశ్వరి , పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి ,వైస్ ఎంపీపీ సుంకమ్మ మాట్లాడుతూ అసైన్‌మెంట్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలలిత, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన టీచర్

రాయదుర్గం(డి హీరేహాళ్): డి.హీరేహాళ్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి జగన్‌ను ఇంగ్లిష్ టీచర్ విజయభారతి చితకబాదింది. వివరాలు.. మధ్యాహ్న సమయంలో తరగతి గదిలో విద్యార్థి జగన్ అల్లరి చేస్తున్నాడని పలుమార్లు టీచర్ విజయభారతి మందలించింది. విద్యార్థి పట్టించుకోకపోవడంతో సహనం కోల్పోయిన ఆమె...ప్యాడ్‌తో తలపై బాదింది. దీంతో విద్యార్థి తలకు గాయం కాగా, మూడు కుట్లు పడ్డాయి. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టగా, పాఠశాల ఉపాధ్యాయులు సర్దిచెప్పి పంపారు. ఈ ఘటన వివరాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాంజినమ్మను 'సాక్షి' ఫోన్‌లో సంప్రదించగా, తాను సెలవులో ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయురాలు ఓ విద్యార్థిని ప్యాడ్‌తో కొట్టడంతో తలకు గాయం అయినట్లు తెలిసిందన్నారు. సదరు విద్యార్థి కూడా అల్లరిగా ఉండేవాడని, 'పది' పరీక్షలు దగ్గరపడడంతో చక్కదిద్దాలనే ఆలోచనతో ఆమె కాస్త గట్టిగా మందలించి ఉండవచ్చన్నారు. అయినప్పటికీ ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయిస్తామన్నారు.

బొడ్డురాయి ప్రతిష్ట

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం పంచాయతీ పరిధిలోని ఆయతపల్లి లో ఈనెల 19న 4 గంటలకు బొడ్రాయి ప్రతిష్ట ఉంటుందని గ్రామస్తులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగరణం, నాంది, కలశ స్థాపన ఉంటుందన్నారు.

తిమ్మప్ప కొండలో పూజలు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని తిమ్మప్ప కొండలో శనివారం సందర్భంగా తిమ్మప్ప స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు స్వామి దర్శనానికి పోటెత్తారు. ఆలయానికి కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు.

వైభవంగా పర్వతేశ్వరస్వామి రథోత్సవం


పర్వతేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: మండల పరిధిలోని రాయంపల్లి పర్వతేశ్వరస్వామి రథోత్సవం శనివారం వైభవంగా జరిగింది. స్వామిని విశేష పూజలు, అభిషేకాలు, అనంతరం విశేష పుష్పాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం రథాన్ని గ్రామ బొడ్డారాయి నుంచి ఆలయం వరకు లాగారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

ఉరవకొండ: నియోజకవర్గంలోని ఐదు మండలాల వైఎస్సార్‌సీపీ కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఏసీ ఎర్రిస్వామి, ఉపాధ్యక్షుడిగా ఈడిగ ప్రసాద్, ఎంసీ నాగభూషణం, ప్రధాన కార్యదర్శిలుగా వన్నూర్‌సాబ్, పచ్చిరవి, బండారు వేమన్న, కార్యదర్శులుగా ఎంఎ జిలాన్, జోగి భీమా, ఆటో శీనా, సుబ్బలక్ష్మి, సత్యవతి, నిమ్మల రమణ, ఈసీ సభ్యులుగా ఎర్రిస్వామి, మాల రాము, కృష్ణమూర్తి, తమ్మన్న, కాసుల ఆంజి, జయరాములు, విశ్వనాథ్, షంషుద్దీన్, సోమశేఖర్, వడ్డే ఆంజనేయులు, వడ్డే నాగరాజు, కొత్తపల్లి చంద్రశేఖర్, గంగాధర్, సులోచనమ్మలు నియమితులయ్యారు.

ఉరవకొండ మండల రూరల్ కమిటీ..

రూరల్ కమిటీ అధ్యక్షులుగా ముష్టూరు సుంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రిస్వామిరెడ్డి, ధనంజయ, ప్రధాన కార్యదర్శిలుగా యోగేంద్రరెడ్డి, గుర్రం శ్రీనివాసులు, శ్రీనివాసులు నాయక్, కార్యదర్శులుగా భీమేష్, ప్రసాద్‌నాయక్, బీసీ లింగన్న, వసంతమ్మ, జెట్టి రమేష్, ఆంజనేయులు, రామకృష్ణ, పెన్నయ్య, వరలక్ష్మి, కోశాధికారిగా రాంభూపాల్, ఈసీ సభ్యులుగా రమేష్, ఇమాం, జయరాం, రేవతి, మల్లికార్జునగౌడ్, మహేష్, మోపిడి నరసింహం, రామ కిష్టప్ప, సుంకేనాయక్, ఓబయ్య, సురేఖ, కొట్టం జయరాం, దాదాఖలందర్, వన్నూరమ్మ ఉన్నారు.

బెళుగుప్ప మండల కమిటీ ఇదే..

మండల కమిటీ అధ్యక్షుడిగా మచ్చన్న, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, దేవేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రామేశ్వరరెడ్డి, రవీంద్రరెడ్డి, సోంపల్లి అశోక్, కార్యదర్శులుగా ఫక్రుద్దీన్, నాగేంద్ర, ఎల్లమ్మ, గోపాల్, వెంకటరెడ్డి, తిప్పేస్వామి నాయక్, కోశాధికారిగా ప్రసాద్, ఈసీ సభ్యులుగా గోపాల్, గంగాధర్, ఎర్రిస్వామి, హనమంత రాయుడు, యశోదమ్మ, చిన్నదేవమ్మ, శంకర్‌రెడ్డి, కృష్ణ, నాగిరెడ్డి, భక్తవత్సలం, మారుతి, గీత, చిట్టెప్ప ఉన్నారు.

కూడేరు మండల కమిటీ..

కూడేరు మండల కమిటీ అధ్యక్షుడిగా బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా రామచంద్ర, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా రామాంజనేయులు, నీలకంఠారెడ్డి, రామ్‌మోహన్, కార్యదర్శులుగా రమేష్, సుబ్బయ్య, వెంకటరామిరెడ్డి, ఎర్రిస్వామి, ఆక్కులప్ప, విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా గంగమ్మ, ఈసీ సభ్యులుగా రవీంద్ర, ధనంజయ, రాజన్నగౌడ్, వెంకటేష్, నరేష్, శంకర్‌నాయక్, హనుమంతనాయక్, పెన్నోబులేసు, బెస్త ఎర్రిస్వామి, శివరామిరెడ్డి, ఓబుళమ్మ, అక్కమ్మ, ఎర్రిస్వామి, సూరి, యన్నప్ప, వడ్డే రమణ పాల్గొన్నారు.

వజ్రకరూరు మండల కమిటీ..

వజ్రకరూర్ మండల కమిటీ అధ్యక్షులుగా సోమశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేష్, రామచంద్ర, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, హబీబ్, శివారెడ్డి, కార్యదర్శులుగా గుజ్జల లాలెప్ప, రామాంజనేయులు, గొల్ల రంగనాథ్, శీనానాయక్, అర్జున, సురేంద్ర, పీరా, కోశాధికారిగా మధుసూదన్‌రెడ్డి, ఈసీ సభ్యులుగా గోవిందప్ప, లీలావతి, రాధ, హేమంతరాజులు, అలెప్ప, సురేష్, ముత్యాలు, భారత్‌రెడ్డి, చలపతి, రంజాన్, మారెన్న, శాంతి, హేమ్లనాయక్, ప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

విడపనకల్లు మండల కమిటీ..

మండల కమిటీ అధ్యక్షుడిగా బసన్న, ఉపాధ్యక్షులుగా కె.రమేష్, మహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా డిష్ సురేష్, సంజప్ప, ప్రకాశ్‌గౌడ్, కార్యదర్శులుగా నాగరాజు, మల్లికార్జునరెడ్డి, లక్ష్మన్న, రాజశేఖర్, బసన్నగౌడ్, రామాంజనేయులు, కోశాధికారిగా మస్తాన్, ఈసీ సభ్యులుగా లలితమ్మ, నాగరాజు, ఖాశీం, ఓబుళప్ప, చంద్రశేఖర్, ఓబుళప్ప, ఓబుళమ్మ, కొలిమిశర్మాస్ వలి, బెస్త ఎర్రిస్వామి, వడ్డే భీమలింగ, లక్ష్మీనారాయణరెడ్డి, జయరాం, వీరభద్ర, ధనంజయ రెడ్డి, రామాంజనేయులు, వడ్డే వెంకటేష్, బొజ్జన్నలు ఉన్నారు.